LVPEI
So that all may see

# వార్తలు @

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

జూన్ 2018

## సమావేశాలు, సదస్సులు & నిరంతర వైద్య విద్య (సిఎంఈ)



డా సుభద్రా జలాలీ మెడివిజన్ ఐ & హెల్త్ కేర్ సెంటర్‌కు చెందిన డా రవికుమార్ రెడ్డితో కలిసి హైదరాబాద్‌లోని పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులకు రెటినోపతి ఆఫ్ ప్రీమెచ్యూరిటీ (ఆర్వోపీ) మరియు నవజాత శిశువులలో అంధత్వంపై ఒక శిక్షణా కార్యక్రమాన్ని ఏప్రిల్ 29వ తేదీన నిర్వహించారు. ఇతర ఫాకల్టీ సభ్యులలో డా సిద్ధార్థ్ దీక్షిత్ మరియు డా రాజీవ్ కె రెడ్డి ఉన్నారు.



పీడియాట్రిక్ ఆప్తల్మాలజీలో 9వ ఎగ్జిట్ కాంపిటెన్సీ శిక్షణా కార్యక్రమాన్ని వ్యవస్థ అంతటిలోని రెసిడెంట్లు మరియు ఫెల్లోలకు మే 13వ తేదీన విశాఖపట్టణం ప్రాంగణంలో నిర్వహించారు.



ఐ బ్యాంక్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా మరియు సైట్ లైఫ్ భాగస్వామ్యంతో తూర్పు ప్రాంతంలో పనిచేస్తున్న నేత్రనిధుల ప్రాంతీయ సమావేశం మే 20వ తేదీన ఎల్విపిఇఐ భుబనేశ్వర్ ప్రాంగణంలో జరిగింది. ఇందులో నాణ్యతా నియంత్రణ, క్రిమిరాహిత్యం, కార్నియాలను సమర్థవంతంగా తిరిగిపొందడం మరియు ఉపయోగం, ఆసుపత్రి ఆధారితంగా కార్నియాలను తిరిగిపొందే కార్యక్రమం, డాక్యుమెంటేషన్ మరియు ఇతర న్యాయ ప్రక్రియలలో తమ బృందాలకు శిక్షణనివ్వడంపై దృష్టి కేంద్రీకరించారు.



నిరంతర అభివృద్ధి శిక్షణలో భాగంగా సమయ నిర్వహణ, నాయకత్వ నైపుణ్యాలు, లక్ష్య సాధన మరియు ఎల్విపిఇఐ విలువలు మరియు ప్రమాణాలలో వివిధ శ్రేణుల సిబ్బందికి ఎల్విపిఇఐ విశాఖపట్టణం ప్రాంగణంలో మే 25-26 తేదీలలో ఒక శిక్షణా కార్యక్రమాల శృంఖలను నిర్వహించారు.

## కార్యక్రమాలు, అతిథులు & వార్తలు

అంతర్జాతీయ నర్సుల దినోత్సవం అన్ని ప్రాంగణాలలో మే 12వ తేదీన జరుపుకున్నారు.



హైదరాబాద్



భుబనేశ్వర్



విజయవాడ



విశాఖపట్టణం

## గౌరవాలు & పురస్కారాలు

డా రమేష్ కేకున్నయ:

- ప్రపంచంలోని 10,000కు పైగా అగ్ర శాస్త్రవేత్తలు మరియు వైద్య పరిశోధకుల ఆన్-లైన్-సేవ 'ఎఫ్ 1000 ప్రైమ్'చే ఆప్తల్మాలజీలో 'ఫాకల్టీ మెంబర్ ఆఫ్ ఇయర్ 2017'గా గౌరవించబడ్డారు.
- బిఎంజె ఓపెన్ ఆప్తల్మాలజీ సంపాదకవర్గంలో పీడియాట్రిక్ ఆప్తల్మాలజీ & స్ట్రాబిస్మస్‌కు అసోసియేట్ సంపాదకుడిగా నియమించబడ్డారు.

డా శ్రీకాంత్ భరద్వాజ్ పిఎల్ఓఎస్ వన్ సంపాదకవర్గానికి అకడమిక్ ఎడిటర్‌గా నియమించబడ్డారు.

## వార్షికోత్సవాలు

7వ వార్షికోత్సవం - రేవిడి విజన్ సెంటర్, విశాఖపట్టణం జిల్లా, ఆంధ్రప్రదేశ్; 16 మే

7వ వార్షికోత్సవం - గజపతినగరం మరియు గోవిందాపురం విజన్ సెంటర్లు, విశాఖపట్టణం జిల్లా, ఆంధ్రప్రదేశ్; 18 మే

7వ వార్షికోత్సవం - కైలాసపట్నం మరియు ఎలమంచిలి విజన్ సెంటర్లు, విశాఖపట్టణం జిల్లా, ఆంధ్రప్రదేశ్; 19 మే

7వ వార్షికోత్సవం - తెలుకలపల్లి విజన్ సెంటర్, భద్రాచలం జిల్లా, తెలంగాణా; 27 మే

7వ వార్షికోత్సవం - తల్లాడ మరియు చంద్రుగొండ విజన్ సెంటర్లు, భద్రాచలం జిల్లా, తెలంగాణా; 29 మే

5వ వార్షికోత్సవం - లింగాల విజన్ సెంటర్, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్; 29 మే

7వ వార్షికోత్సవం - కొవ్వలి విజన్ సెంటర్, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్; 30 మే

## ప్రారంభోత్సవాలు

ఎల్విపిఇఐ 172వ దృష్టి కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ తూర్పు గోదావరి జిల్లా కొత్తపేట మండలంలోని వడపాలెంలో ఏప్రిల్ 30వ తేదీన ప్రారంభించారు. ఈ కేంద్రం కపిలేశ్వరపురంలోని ద్వితీయశ్రేణి కేంద్రం గొడవర్తి సత్యనారాయణమూర్తి ఐ సెంటర్‌కు అనుసంధానం చేయబడింది.





క్లిష్టమైన శస్త్రచికిత్సలను ద్వితీయశ్రేణి కేంద్రాలలో అందుబాటులోనికి తీసుకురావాలనే సంస్థ కృషిని కొనసాగిస్తూ డా రమేష్ కేకున్నయ మే 9వ తేదీన తెలంగాణా రంగారెడ్డి జిల్లా కొత్తూరులోని నాట్కో ఐ సెంటర్లో ఒక ఉచిత మెల్లకన్ను శస్త్రచికిత్సను చేసారు.

‘గత సంవత్సరంలో తెలంగాణలో ఆరోగ్య కార్యక్రమాలు’ అనే అంశంపై మే 9వ తేదీన ఐఏఎస్ అధికారి శ్రీమతి కరుణా వాకాటి ఒక అతిథి ఉపన్యాసాన్ని వెలువరించారు.

సౌత్ ఆఫ్రికా క్రికెట్ టీం హెడ్ ఫిజియోథెరపిస్ట్ మరియు వాండరర్స్ స్పోర్ట్స్ మెడికల్ సెంటర్ డైరెక్టర్ డా క్రెగ్ గోవెండర్ మే 17వ తేదీన ఒక ప్రత్యేక ఉపన్యాసం మరియు రన్నర్స్ ఇంటరాక్టివ్ సెషన్ వెలువరించారు. ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్ రన్నర్స్ సొసైటీ నిర్వహించింది.

ఎల్విపిఇఐలోని ఇన్స్టిట్యూట్ ఫర్ విజన్ రీహాబిలిటేషన్ తమ 3వ సమీకృత వేసవి శిబిరాన్ని మే 9–18 తేదీలలో హైదరాబాద్ ప్రాంగణంలో నిర్వహించారు. 5–15 ఏళ్ల వయస్సులవారిలో దృష్టి సమస్యలున్న పిల్లలు మరియు చూపున్న వారి వయస్సు పిల్లలు యోగా, దృఢత్వం, తోటపని, నాట్యం, సంగీతం, కథాకాలక్షేపం, రంగులు వేయడం, వంట, ఆత్మరక్షణ మరియు నగలతయారీవంటి కార్యక్రమాలతోపాటు ఒక రేడియో స్టేషన్ మరియు రెండు హోటళ్ళ సందర్శనలలో పాల్గొన్నారు.






మే 13–19 తేదీలలో పాటించిన ప్రపంచ రెటినోబ్లాస్టోమా అవగాహనా వారంలో హైదరాబాద్, ఆదిలాబాద్, విజయవాడ మరియు రాజ్గంగాపూర్లలో పిల్లలకు, వారి తల్లిదండ్రులకు అనేక కార్యక్రమాలు నిర్వహించారు. వీటిలో అవగాహనా నడకలు, మేజిక్ షో, చిత్రలేఖన పోటీ, అంగనవాడి సిబ్బందికి అవగాహనా కార్యక్రమం, సామాజిక అవగాహనా పరుగులు మరియు పేరెంట్సు ఫోరంలు ఉన్నాయి. రెండు నగరాలలో నిర్వహించిన అవగాహనా పరుగు మరియు వైటథాన్ పరుగులలో క్రమానుసారంగా హైదరాబాద్ మరియు విజయవాడల పోలీస్ కమీషనర్లు శ్రీ అంజనీకుమార్ మరియు శ్రీ డి గౌతమ్ సావంగ్ గౌరవ అతిథులుగా పాల్గొన్నారు.


విజయవాడ



రాజ్గంగ్పూర్


ఆదిలాబాద్


హైదరాబాద్

# Whitathon

బిడ్డ కంటిలో తెల్లని ప్రతిబింబం – కంటి కాన్సరుకు ఒక సూచన

రెటినోబ్లాస్టోమా కంటి కాన్సర్ పట్ల అవగాహనను పెంచడం మరియు పేదపిల్లలలో దాని చికిత్సకై నిధుల సేకరణ లక్ష్యంగా ఎల్విపిఇఐ మొట్టమొదటి వైటథాన్ పరుగు మే 6వ తేదీన గొప్పగా ప్రారంభమయింది. ఇండియన్ ప్రిమియర్ లీగ్ (ఐపిఎల్) టీం అయిన సన్ రైజర్స్ హైదరాబాద్కు చెందిన వివిఎస్ లక్ష్మణ్ మరియు టాం మూడీ ఈవెంట్ టీ–షర్ట్ను ఆవిష్కరించారు.

2500 మందికి పైగా పాల్గొన్న, ఈ నిర్దిష్ట కారణ సంబంధిత కార్యక్రమానికి తమ మద్దతును అందించడానికి ముందుకువచ్చిన అనేక ప్రాయోజితులు మరియు భాగస్వాములతో వైటథాన్ పరుగు భారీ విజయాన్ని సాధించింది.














## ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

కల్లం అంజిరెడ్డి ప్రాంగణం, హైదరాబాద్
టెలిఫోన్ : 91 40 39892020
సిటి సెంటర్: 91 40 39171600/39171601
ఈ–మెయిల్ : info.hyd@lvpei.org

శ్రీ మిథు తుల్సి ఛాత్రాయ్ ప్రాంగణం
పాటియా, భుబనేశ్వర్
టెలిఫోన్: 91 674 3989202
ఈ–మెయిల్: info.bbsr@lvpei.org

జి ఎం ఆర్ వరలక్ష్మి ప్రాంగణం, విశాఖపట్నం
టెలిఫోన్: 91 891 3984555
ఈ–మెయిల్: info.vizag@lvpei.org

కోదే వెంకటాద్రి చౌదరి ప్రాంగణం
తాడిగడప, విజయవాడ
టెలిఫోన్: 91 866 3062020
ఈ–మెయిల్: KVC-appointment@lvpei.org